సాక్షి
పశ్చిమగోదావరి
శనివారం । 27 । జనవరి । 2024



అధ్యయనోత్సవాలు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి.



అలరించిన నృత్య ప్రదర్శన

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మావుళ్లమ్మవారి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద కూచిపూడి, జానపద నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఘనంగా చండీహోమం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని చండీహోమం జరిపించారు. ఆలయ చైర్మన్ రాజాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభివృద్ధికి పునరంకితం

గణతంత్ర స్వర్ణోత్సవం

- అట్టహాసంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు
- జిల్లాలో పూర్తిస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు
- కలెక్టర్ ప్రశాంతి అభివృద్ధి సందేశం

భీమవరం: గణతంత్ర రాజ్యాంగంతోనే ప్రజలంతా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, న్యాయాలను పూర్తిస్థాయిలో అనుభవిస్తున్నారని, ఇటువంటి తరుణంలో రాష్ట్రాభివృద్ధికి అందరూ పునరంకితం కావాలని కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. భీమవరం కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్ ప్రశాంతి జాతీయ జెండా ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో సంతృప్తిస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.

సాంస్కృతిక సంబరం

దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించేలా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డాగ్‌షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలకొల్లు భారతీయ విద్యాభవన్స్ స్కూల్, తణుకు బాలుర జెడ్పీ హైస్కూల్, భీమవరం తిరుమల, ఆదిత్య విద్యాసంస్థలు, ఎల్‌బీ చర్ల ఏపీఆర్ఎస్‌డబ్ల్యూఎస్, భీమవరం పీఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాల, ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. తణుకు విద్యార్థులు ప్రథమ, భీమవరం ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ, ఆదిత్య పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.



భారత్ మాతాకీ జై.. భీమవరం కలెక్టరేట్ ఆవరణలో పోలీసుల కవాతు



దేశం మనదే.. తేజం మనదే.. చిన్నారుల నృత్య ప్రదర్శన



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

సంక్షేమ శకటం.. ప్రగతికి చిహ్నం

జిల్లాలో ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. డీఆర్‌డీఏ ద్వారా సంక్షేమ శకటం, వైద్యారోగ్య శాఖ ద్వారా వైద్యం, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ శకటం, గ్రామీణ నీటిసరఫరా ద్వారా జలజీవన్ మిషన్, ఇంటింటికీ కుళాయి శకటం, హౌసింగ్ శాఖ ద్వారా జగనన్న కాలనీల శకటాలను ప్రదర్శించారు. అగ్నిమాపక, పోలీసు శాఖలు, మౌలిక వసతుల కల్పన, రీ సర్వే అంశాలతో రెవెన్యూశాఖ, డిజిటల్ తరగతులు, బైజూస్, నాడు–నేడుపై విద్యాశాఖ శకటాలు ప్రదర్శించారు.



మెప్మా స్టాల్‌ను సందర్శిస్తున్న కలెక్టర్

- రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 1.24 లక్షల రైతులకు రూ.75.38 కోట్ల పెట్టుబడి సాయం అందించామని కలెక్టర్ అన్నారు.
- పశుసంవర్ధక రక్షణకు జిల్లాలో 379 రైతు భరోసా కేంద్రాల్లో 176 పశు వైద్య సహాయకులను నియమించి సుమారు 11.92 లక్షల పశువులకు చికిత్స అందించామన్నారు.
- జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో అమూల్ డెయిరీ ద్వారా 31 గ్రామాల్లో రోజూ 7,100 లీటర్ల పాలను సేకరిస్తూ పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు.
- మత్స్యరంగం అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు.
- విద్యారంగంలో పలు సంస్కరణలు చేపట్టగా జిల్లాలో రూ.214 కోట్ల వ్యయంతో 727 పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు.
- వైద్యారోగ్య శాఖ ద్వారా జిల్లాలో రెండు ఏరియా ఆస్పత్రులు, 512 ఆరోగ్య ఉప కేంద్రాలు, 34 పీహెచ్‌సీలు, 398 వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్, 137 వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్స్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.
- గృహనిర్మాణ శాఖ ద్వారా జిల్లాలో 72 వేల మంది లబ్ధిదారులకు రూ.544 కోట్ల ఖర్చుతో సొంతింటి కలను సాకారం చేశామన్నారు.
- 20,784 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు.
- ఖరీఫ్ సీజన్‌లో 66,863 రైతుల నుంచి 4.16 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించామని కలెక్టర్ అన్నారు.



చదువుకు పట్టం.. విద్యాశాఖ శకటం



బీసీలకు ప్రాధాన్యం.. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటం

ఆకట్టుకున్న స్టాల్స్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, అగ్నిమాపక శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాలు వెనుకబడిన తరగతుల సేవా సంస్థ, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, లీడ్ బ్యాంక్ సంస్థ, ప్రథమ చికిత్స కేంద్రం స్టాల్స్‌ను కలెక్టర్ తిలకించారు. ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎస్పీ యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి, ఏఎస్పీ వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్, ఆర్డీఓలు కె.శ్రీనివాసులురాజు, అచ్యుత్ అంబరీష్, పరేడ్ కమాండర్ శ్రీకాంత్, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.యోగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ఇరగవరం: ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగ ఫలంతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకుంటూ స్వేచ్ఛగా పాలించుకునేలా రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలులోకి తీసుకువచ్చారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కత్తవపాడులో సచివాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రా జ్యాంగం ప్రపంచానికే ఆదర్శమన్నారు. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. సర్పంచ్ దంపతులు ఫణీంద్ర వరప్రసాద్ లక్ష్మి, నాయకులు జవ్వాది సురేష్, కార్యదర్శి కె.శకుంతల పాల్గొన్నారు.

సీఎం జగన్ సభ వాయిదా

ఏలూరు టౌన్: ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సన్నాహక సభను ఫిబ్రవరి 1వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈనెల 30న చేపట్టాల్సిన సభ అనివార్య కారణాలతో వాయిదా వేసినట్టు వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల పరిధిలో వైఎస్సార్‌సీపీ నేతలు, కేడర్, అభిమానులకు దిశానిర్దేశం చేస్తూ సన్నాహక సభ నిర్వహించనున్నామన్నారు. ఏలూరు జాతీయ రహదారిపై ఆశ్రం కళాశాల జంక్షన్ సమీపంలో సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

మద్ది ఆలయ చైర్‌పర్సన్‌గా సరిత

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయ చైర్‌పర్సన్‌గా కీసరి సరిత ఎన్నికయ్యారు. ధర్మకర్తల మండలితో ఆలయ ఈఓ ఆకుల కొండలరావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్‌గా సరితను ఎన్నుకున్నారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

నేడు వీరవాసరంలో ఆక్వా రైతుల సమావేశం

భీమవరం: వీరవాసరం తులసీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం రొయ్యల పంట బీమాపై రైతులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేసినట్లు రొయ్య రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిరాజు వెంకట సుబ్బరాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో బీమా పథకం గురించి వివరించడంతో పాటు రైతుల నుంచి సూచనలు తీసుకుంటామన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణంలోని ముచ్చర్లవారిపుంతలో జీ+1 కాలనీకి చెందిన సుమారు 20 మంది శుక్రవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి గోపి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం సుభాష్‌చంద్రబోస్ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముచ్చర్లవారిపుంతలో జీ+1 కాలనీకి రూ.80 లక్షలతో రోడ్లు, రూ.29 లక్షలతో పైపులైను పనులకు నిధులు మంజూరు చేయించినట్టు చెప్పారు. కాలనీకి వైఎస్సార్ కాలనీగా నామకరణం చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల కోడ్‌కు ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మద్దా చంద్రకళ, పైలా రాజశ్రీ, సేవా సమితి గౌరవాధ్యక్షుడు కారుమంచి సంతోష్‌కుమార్ (బుల్లియ్య), అధ్యక్ష, కార్యదర్శులు ఉండ్రాజవరపు రవికుమార్, కె.శ్రీనివాసరాణి పాల్గొన్నారు.

చిరంజీవికి మంత్రి కొట్టు అభినందనలు

తాడేపల్లిగూడెం అర్బన్: అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మెగాస్టార్ చిరంజీవికి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం అభినందనలు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగు సినీరంగంలో మకుటం లేని మహారాజులా వెలుగొందుతున్న చిరంజీవికి గతంలోనే భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిందన్నారు. మరలా ఇప్పుడు పద్మవిభూషణ్ అవార్డుకు చిరంజీవి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రక్తదానంతో యువతను సన్మార్గంలో నడిపించి చిరంజీవి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. చిత్రసీమ, రాజకీయం, సామాజిక, సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. భవిష్యత్తులో చిరంజీవి మరిన్ని అవార్డులు దక్కించుకోవాలని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు.

క్లుప్తంగా

ఖోఖో జిల్లా పోటీలకు రామన్నగూడెం జట్టు



రామన్నగూడెం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ఆడుదాం ఆంధ్ర తాడేపల్లిగూడెం నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో మండలంలోని రామన్నగూడెం మహిళల ఖోఖో జట్టు ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 30 నుంచి భీమవరంలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో ఈ జట్టు పాల్గొననుంది. ఈ సందర్భంగా క్రీడాకారిణులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అభినందించి, మెడల్స్ అందజేశారు.

రేపు తణుకులో అథ్లెటిక్స్ జిల్లా జట్ల ఎంపిక

తణుకు అర్బన్: అంతరాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ మీట్ అండర్-14, -16 బాలురు, బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఆదివారం తణుకులో నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకాయల సత్యనారాయణ, సంకు సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని శ్రీచిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పుట్టినతేది ధ్రువపత్రం, రూ.100 రిజిస్ట్రేషన్ రుసుముతో హాజరుకావాలని, ఇతర వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.బాబూరావు 9676251733 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి బైబిల్ మిషన్ మహాసభలు



బైబిల్ మిషన్ మహాసభల స్వాగత ద్వారం

ఉంగుటూరు: మండలంలోని నాచుగుంట వద్ద శనివారం నుంచి బైబిల్ మిషన్ మహాసభలను నిర్వహించనున్నారు. శనివారం నుంచి సోమవారం వరకూ మూడు రోజుల పాటు ఈ సభలు సాగుతాయి. ఈ సభలకు ఏర్పాట్లను భారీ ఎత్తున చేశారు. సంగీతవిభావరికి ప్రత్యేక వేదికను నెలకొల్పారు. ముఖ్యంగా నాచుగుంట వంతెన వద్ద నుంచి సభాస్థలి వరకు ట్యూబ్ లైట్లు ఏర్పాట్లు చేశారు. జాతీయరహదారిపై బారీకేడ్లు ఏర్పాట్లు చేశారు. బైబిల్ మిషన్ మహాసభల చైర్మన్ దైవారావు, వైస్ ప్రెసిడెంట్ ఎ.దైవారావు, సెక్రటరీ ఇమ్మానుయేలు, జాయింట్ సెక్రటరీ ఇమ్మానుయేలు రాజు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

యలమంచిలి: మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కలగంపూడికి చెందిన వత్సవాయి సోమరాజు (62) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 24న మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతనిని భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఆంజనేయరాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాకి శివన్నారాయణ చెప్పారు.

సంక్షేమ శకం

రూ.8 లక్షల వరకు లబ్ధి



జగనన్న ద్వారా రుణమాఫీ చేయడంతో మా శ్రీలక్ష్మి గ్రూపునకు రూ.8 లక్షల వరకు లబ్ధి చేకూరింది. దాంతో పాటు మరో రూ.40 వేలు వడ్డీ రాయితీ కూడా అందింది. మూడు విడతలుగా ఒక్కో సభ్యురాలికి రూ.64 వేలు వచ్చాయి. ఈనెలలో మరో రూ.21 వేల లబ్ధి అందనుంది. జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆసరా మొత్తం వ్యవసాయ, వ్యాపార అవసరాలకు తోడ్పడుతుంది.

– కుక్కల ధనరత్నకుమారి, మేడపాడు, యలమంచిలి మండలం

పథకాలతో సాఫీగా జీవనం



రాష్ట్రంలో పార్టీలు, కులాలు, మతాలకతీతంగా పథకాలు అందుతున్నాయనడానికి నేనే ఉదాహరణ. నేను కమ్యూనిస్టు పార్టీలో ఉన్నా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. నాకు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చూపిస్తే రూ.10 లక్షలు ఖర్చవుతుందన్నారు. అంత స్థోమత నాకు లేదు. ఆ సమయంలో ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు ఇంటికి తిరిగి వస్తుండగా ఖర్చుల నిమిత్తం రూ.8,400 ఇచ్చారు. అలాగే నా భార్యకు వైఎస్సార్ ఆసరాతో పాటు కాపు నేస్తం లబ్ధి చేకూరింది. వలంటీర్ నా ఇంటికి వచ్చి వివరాలు తీసుకోవడంతో ఈనెల నుంచి పింఛన్ మంజూరయ్యింది. పింఛన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు వర్తిస్తుండటంతో మా కుటుంబ జీవనం సాఫీగా సాగుతోంది.

– వీరా పాండు రంగారావు, మొగల్తూరు

రూ.లక్షన్నర సాయం ఎవరిస్తారు..?



నా భర్త చిరుద్యోగి. కుటుంబ పోషణ ఇబ్బందికంగా ఉన్న తరుణంలో జగనన్న ప్రభుత్వం ఆదుకుంది. మూడేళ్లలో ఆసరా సాయం కింద రూ.73 వేలు అందించారు. నాలుగో విడత సుమారు రూ.24,360ను నా ఖాతాలో జమచేశారు. డ్వాక్రా రుణమాఫీతో ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. గత చంద్రబాబు పాలనలో రుణమాఫీ అని చెప్పి ఎన్నికల సమయంలో పసుపు-కుంకుమతో సరిపెట్టారు. మా పాపకు అమ్మఒడి కింద మూడేళ్లలో రూ.42 వేలు అందాయి. సున్నావడ్డీ ద్వారా నేను రూ.7,200 లబ్ధి పొందాను. మొత్తంగా మూడేళ్లలో రూ.1.46 లక్షలకు పైగా ప్రభుత్వం నుంచి సాయం అందుకున్నా. సీఎం జగన్ మేలు మరువలేం.

– రెడ్డి శ్యామల, గృహిణి, ఆకివీడు

ఆ ఆనందం వెలకట్టలేనిది

సంపాదించిన సొమ్ముతో మంచి పనులు చేయాలని మాజీ ఎంపీ కావూరి పిలుపు



భోగాపురంలో రూ.10 కోట్ల చెక్కును అందిస్తున్న మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు

పెదపాడు : సంపాదించిన సొమ్మును మంచి పనులకు వినియోగిస్తే వచ్చే ఆనందాన్ని వెలకట్టలేమని, ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదిస్తారని వారిలో కొంతమంది మాత్రమే మంచి పనులకు దానిని ఖర్చు చేస్తారని మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు తెలిపారు. మండలంలోని భోగాపురం వద్ద ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను విజయవాడ నున్న గ్రామంలోని సమరసత గంగానమ్మ ఆలయ పూజారి పెయ్యాల గురువయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కావూరి మాట్లాడుతూ తన కుమారుడు భాస్కర్ తమ సంపాదనలో రూ.10 కోట్లు నిధిని మంచి పనులకు అందించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన జీవిత ప్రస్థానం రూ.7లక్షలతో ప్రారంభమైందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంపాదనలో ఇతరులు దానం చేయాలని ఆలోచన కలిగిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంతీయ సంచాలక్ భరత్ జీ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టతో భారతీయ సాంస్కృతిక బంధం మరింత బలపడిందన్నారు. గీతం యూనివర్సిటీ అధినేత భరత్ మాట్లాతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం జాతీయ జెండా ప్రాంగణ స్థలాన్ని ఆర్‌ఎస్ఎస్ అనుబంధ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయించి దాంతో పాటు రూ.10 కోట్ల చెక్కును ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా భారీ జాతీయ పతాక స్తూపం వద్ద జరిగే వేడుకలకు సహకరిస్తున్న కావూరి సాంబశివరావు కార్యాలయ సిబ్బంది పీఆర్వో పులి శ్రీరాములు, జెండా సూపర్ వైజర్ రమేష్, హెల్పర్ చాట్ల రాజు, టైలర్ మూర్తిలను భరత్ సత్కరించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌లు కొమ్మరాజు స్వయంభూ, వెలగపూడి రామకృష్ణ భూపిరాజు శ్రీనివాసరావు, కట్నేని కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో దళితుల దీక్షల విరమణ

ఆలమూరులో శ్మశాన వాటిక సమస్య పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ హామీ



ఆలమూరులో నన్నేటి పుష్పరాజ్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న సబ్ కలెక్టర్ అచ్యుత అంబరీస్

పెనుమంట్ర: ఆలమూరులో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని కోరుతూ మూడు రోజులుగా దళితులు చేస్తున్న నిరాహార దీక్షలను శుక్రవారం నర్సాపురం సబ్ కలెక్టర్ అచ్యుత అంబరీస్ ఇచ్చిన హామీ మేరకు విరమించారు. తమ శ్మశాన వాటిక ఓడూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉండటంతో ఆ గ్రామ రైతుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాలేదని, దీంతో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం నిరాహార దీక్షను ప్రారంభించారు. దీంతో శుక్రవారం సంఘటనా స్థలానికి వచ్చిన సబ్ కలెక్టర్ స్థానిక సచివాలయంలో దళిత నాయకులతో చర్చించి అనంతరం దీక్షా శిబిరానికి చేరుకుని సమస్య పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి, దళిత నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఆలమూరులో దళితుల శ్మశానవాటికకు భూసేకరణ చేస్తామని, అంతవరకు గతంలో వినియోగించుకున్న శ్మశానవాటికనే వినియోగించుకోవాలని, అలా వినియోగించుకోవడంలో ఏమైనా సమస్యలు ఎదురైతే తక్షణం తనకు తెలియజేయాలని కోరారు. తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ, ఇన్‌చార్జి ఎస్సై ట్రైనీ డీఎస్పీ అరవింద్, ఎంపీటీసీ సభ్యురాలు పలివెల ఆశాలత, పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఖడ్గమాల కుంకుమార్చన



కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు



ఖడ్గమాల కుంకుమార్చనలో పాల్గొన్న దంపతులు

తాడేపల్లిగూడెం అర్బన్: దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహణలో ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మ ప్రచార మహోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీ బలుసులమ్మ ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద శుక్రవారం శ్రీభ్రమరాంబ అమ్మవారికి ఖడ్గమాల కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు హాజరై పూజలు నిర్వహించారు. ముందుగా టోకెన్లను తీసుకున్న దంపతులు సుమారు వెయ్యి మంది దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కుంకుమార్చన నిర్వహణలో అమ్మవారికి యిచ్చిన సింహ, నంది తదితర హారతులు ప్రత్యేకంగా నిలిచాయి. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం నుంచి తీసుకువచ్చిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

హడలెత్తిస్తున్న పెద్దపులి

ద్వారకాతిరుమల : మండల ప్రజలకు మళ్లీ పులి భయం మొదలైంది. సత్తెన్నగూడెం గ్రామ శివారులోని ఒక తోటలో శుక్రవారం పెద్ద పులి జాడలు కనిపించాయి. దాంతో ఆ ప్రాంత వాసులు భయపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, నల్లజర్ల మండలాల ప్రజలను గత ఐదు రోజుల నుంచి పులి భయం వెంటాడుతోంది. తాజాగా ద్వారకాతిరుమల మండలం సత్తెన్నగూడెం శివారులోని ఒక తోటలో రైతులకు పులి జాడలు కనిపించాయి. దాంతో వారు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్‌వీకే కుమార్, డీఆర్వో రామలింగాచార్యులు, సెక్షన్ అధికారి జగదీష్, బీట్ అధికారులు మెహబూబ్, కె.దుర్గారావు, సిబ్బంది ఉదయం పులి పాద ముద్రలను ప్లాస్టరాఫ్ ప్యారీస్ ద్వారా సేకరించారు. అవి పెద్ద పులి పాద ముద్రలేనని వారు ప్రాథమికంగా అంచనా వేశారు. దాన్ని నిర్ధారించేందుకు వైల్డ్‌లైఫ్ ల్యాబ్‌కు పాదముద్రను పంపారు. అలాగే చుట్టు పక్కల పొలాలను పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు.

పెరుగ్గూడెంలో భయం..భయం

దెందులూరు: మండలంలోని పెరుగ్గూడెం గ్రామ పొలాల్లో పెద్ద పులి (మగ) సంచారం వాస్తవమేనని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్‌వీ కుమార్ అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెం గ్రామానికి సిబ్బందితో కలిసి పులి సంచరించిన పొలాలను, ప్రాంతాన్ని పరిశీలించారు. పులి అడుగులను నిర్ధారించారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గేదెలను, ఆవులను, మేకలను బయట కట్టివేయవద్దన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 1800 4255 909 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

ఆక్వా రైతులకు భరోసాగా సీఎం జగన్

అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం



ఆక్వా రైతులతో అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం : చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆక్వా రైతుల సమస్యను పరిష్కరించి రైతులకు పూర్తి స్థాయి భరోసాను కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం అన్నారు. అప్పడా వైస్ చైర్మన్‌గా క్యాబినెట్ ర్యాంకు పొందిన ఆయనను అభినందించడానికి శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆక్వా రైతులు తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసానికి తరలివచ్చారు. ప్రత్యేకంగా సీఎం, రఘురాంలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మీడియాతో రఘురాం మాట్లాడారు. రాష్ట్రంలో ఆక్వా రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయన్నారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్ జగన్ ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులు గమనిస్తున్నారన్నారు. 2020లో ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటైందన్నారు. ఆక్వా నిమిత్తం 50,800 కనెక్షన్లు ఉంటే, ఆక్వా జోన్ పరిధిలో ఉన్న ప్రతి కనెక్షన్‌కు సుమారు రూ.ఏడు లక్షల లబ్ధి చేకూరుతుందన్నారు. పాత ట్రాన్స్‌ఫార్మర్లు ఉండి మీటర్లు కాలిపోయిన రైతులకు తిరిగి ఇచ్చే కనెక్షన్‌ను కొత్త కనెక్షన్‌గా పరిగణించడం వల్ల ఆక్వా విద్యుత్ రాయితీ పొందే అవకాశాన్ని రైతులు కోల్పోతున్నారన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా పాత కనెక్షన్లను పాత కనెక్షన్లుగానే ఉంచే విధంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు కొత్తగా 5వేల విద్యుత్ కనెక్షన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు వెళ్లాయన్నారు. అప్పడా ద్వారా ఆక్వా రైతులకు భరోసా కల్పించిన సీఎం, విద్యుత్ సంబంధిత సమస్యలు లేకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆక్వా రైతుల, ఆక్వా సంఘం నేతల సూచనల మేరకు రైతులకు ప్రయోజనం కలిగే చర్యలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రతిపక్షాలు ఆక్వా రంగానికి ఈ ప్రభుత్వం అన్యాయం చేసినట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కొత్తగా రొయ్యల చెరువులు తవ్వుకోడానికి అనుమతి కావాలని రైతులు వందలాది అర్జీలు ఇస్తున్నారన్నారు. వైరస్ వంటివి సోకి ఆక్వా రైతులు నష్టపోకుండా కేంద్ర పరిధిలోని ఎస్ఎఫ్‌సీతో మాట్లాడి, ఆక్వా రైతులకు బీమా సదుపాయం కల్పించబోతున్నామన్నారు. ఫీడ్ ధరల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకున్న ప్రభుత్వం ఇతర సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ క్రమంలో చెన్నైకే పరిమితమైన క్వారంటైన్ సేవలను విశాఖకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. విశాఖ జిల్లా నక్కపల్లి సమీపంలోని బంగారుపేటలో రూ.36 కోట్లతో ఆక్వా సంబంధిత క్వారంటైన్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహకాలు జరుగుతున్నాయన్నారు. ఆక్వా రైతులకు బీమా సదుపాయం విషయమై ఈ నెల 8న విజయవాడలో సమావేశం నిర్వహించామని, త్వరలో వీరవాసరం, విశాఖపట్టణంలలో ఈ తరహా సదస్సులు నిర్వహిస్తామని రఘురాం చెప్పారు. ఆక్వా రంగంలో గడచిన 25 ఏళ్లలో ఎవ్వరూ చేయలేని అభివృద్ధిని చేసి చూపించిన సీఎం వైఎస్ జగన్, అప్పడా వైస్‌చైర్మన్ రఘురాంకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్కూల్ బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన స్కూల్ బస్

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి. వీరవాసరంలో శుక్రవారం ఉదయం విద్యార్థులను ఎక్కించుకుని వస్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు పూలపల్లిలోని స్కూల్ వద్ద కొందరు విద్యార్థులను దింపి బ్రాడీపేట బైపాస్ రోడ్డులో ఉన్న మరో స్కూల్ వద్దకు సుమారు 15 మంది విద్యార్థులతో వెళుతోంది. పూలపల్లి బైపాస్ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి దాటిన తరువాత బస్సు అదుపుతప్పి రోడ్డుకు పక్కనే ఉన్న పబ్లిసిటీ హోర్డింగ్ బోర్డ్‌ను ఢీకొట్టడంతో బస్ అద్దం పగిలిపోయింది. బస్ రోడ్డు కిందకు పడిపోయి ఉంటే పెనుప్రమాదం జరిగేది. ఈ ఘటనలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్టీరింగ్ బిగుసుకుపోవడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి డ్రైవర్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల సహకారంతో విద్యార్థులను సురక్షితంగా బస్ నుంచి కిందకు దించారు.

ప్రతిభకు పట్టం



కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదగా అవార్డు అందుకుంటున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవిప్రకాష్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల నాయకులకు శుక్రవారం కలెక్టర్ పి.ప్రశాంతి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లా స్థాయిలో 20 మంది అధికారులకు, పలు శాఖల్లో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 280 మందికి అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు. అవార్డులు అందుకున్న వారిలో కొందరు..

–భీమవరం (ప్రకాశం చౌక్)



అచ్యుత అంబరీస్ (నర్సాపురం ఆర్డీఓ), ఎస్.శివరామప్రసాద్ (పౌర సరఫరాల శాఖ డీఎం), డి.మహేశ్వరరావు (డీఎంహెచ్ఓ), ఎస్‌టీవీ రాజేశ్వరరావు (డ్వామా పీడీ), అడారి గణేష్ (జిల్లా ఖజానా అధికారి), బి.శ్రీనాథ్ (డీఎస్పీ, భీమవరం), జీవీకే మల్లికార్జున రావు (డీపీఓ), కేసీ అప్పారావు (డీఎల్‌డీఓ), ఆర్.వెంకటరమణ (డీఈఓ), దుర్గేష్ (ఏడీ, ఉద్యాన శాఖ), జెడ్.వెంకటేశ్వర రావు (జేడీఏ), వై.దుర్గాకిషోర్ (తహసీల్దార్, కలెక్టరేట్)



జాషువా (జిల్లా సర్వే అధికారి), కె.సంగీత్ మాధుర్ (ట్రైనీ కలెక్టర్), ఎం.వీరాస్వామి (సూపరింటెండెంట్), శ్రీనివాసుల రాజు భీమవరం ఆర్డీఓ, ఎస్.వినయ్‌కుమార్ (ఏఈ, ఇరిగేషన్ శాఖ), తినాథరావు (మున్సిపల్ ఎంఈ, భీమవరం), రత్నాకర్ (ఫొటోగ్రాఫర్, సమాచార శాఖ), కె.పిచ్చియ్య (హౌసింగ్ డీఈ), చెరుకువాడ రంగసాయి (సంఘసేవకుడు), బొబ్బిలి బంగారయ్య (సంఘ సేవకుడు), జి.శ్రీనివాస్ (ఆరోగ్యశ్రీ టీం లీడర్), గ్రంధి పవన్ (డీటీ, భీమవరం), అడబాల శ్రీను (సీఐ, భీమవరం వన్ టౌన్)



గుత్తుల శ్రీనివాస్ (సీఐ, భీమవరం టూటౌన్), సత్యకిషోర్ (సీఐ, భీమవరం రూరల్), కె.మురళీకృష్ణ (పశు సంవర్ధక శాఖ డీడీ), జయవాసుకి (ఏఓ, కాళ్ల), ఎం.సుందర్రాజు (తహసీల్దార్, వీరవాసరం), జానకి రాము (ఎస్ఐ), ముత్యాలరాజు (ఆరోగ్య మిత్ర, భీమవరం), సీహెచ్ రవికుమార్ (సూపరింటెండెంట్, ఎలస), తోట భూషణం (హౌసింగ్ ఐటీ మేనేజర్), మహేశ్వరరావు (డీటీ, ఉండి), నాగమణి (డీటీ, కలెక్టరేట్), వెంకట్రావు (అత్తిలి), జయలక్ష్మి (ఎస్సై, ఎస్పీ ఆఫీస్), జీవరాణి (డీటీ, కలెక్టరేట్), సన్యాసిరావు (డీటీ, కలెక్టరేట్), వెంకటరమణ (ఎంవీఐ, భీమవరం), ప్రసాద్ (ఎంవీఐ, భీమవరం)



సంజీవ్ కుమార్ (ఎంవీఐ, తణుకు), ప్రసాద్ (ట్రాఫిక్ కానిస్టేబుల్, తణుకు), శరత్ రాజ్‌కుమార్ (డీఎస్పీ, తాడేపల్లిగూడెం), పార్వతి (ఏడీఏ), రత్నప్రభ (సర్వేయర్), వెంకట ప్రసాద్ (వీఏఓ), ఎం.దుర్గారావు (స్పోర్ట్స్ కోచ్), నాగమాధురి (డిజిటల్ అసిస్టెంట్, డీపీఓ), సీతారత్నం (డీటీ, కలెక్టరేట్), సీహెచ్ మాధురి (టెక్నికల్ ఏఓ, జేడీఏ కార్యాలయం), ఆర్.రాంబాబు (సూపరింటెండెంట్), కె.యోగేంద్ర కుమార్ (సర్వేయర్), రెహమాన్ (జూనియర్ అసిస్టెంట్), వి.ప్రసాద్, ఏడీఏ, స్వామినాయుడు (డీఈ), సత్యరుషి (అసిస్టెంట్ ఈఈ), జి.గోపాలకృష్ణ (కానిస్టేబుల్)

క్లుప్తంగా

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అరవల్లి విద్యార్థులు



అరవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

అత్తిలి: నేషనల్‌మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు తమ పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అరవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి అనంతలక్ష్మి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 8వ తరగతికి చెందిన హరిప్రియ, ధన్విత, దివ్యశ్రీ, రత్నప్రియ, హాసిని, మహేష్, సాయి కార్తీక్, లహరి, రమీజా, సంధ్య, మమత, ప్రసన్న, రిజ్వానా, నవ్య, సుశాంత్‌లు ఎస్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సర్పంచ్ వెలగల సుస్మిత, ఉపసర్పంచ్ వెలగల ఆమ్మిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ తేతలి సాయినాథరెడ్డి, కమిటీ సభ్యులు అభినందించారు.

నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం

అత్తిలి: మండలంలోని బల్లిపాడు శ్రీఉమర్ ఆలీషా ఆశ్రమంలో శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి హాజరైనవారికి ఉచితంగా వైద్యసేవలు అందించి, మందులను అందజేయడం జరుగుతుందని, ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేలు జాతి పశు సంతతే లక్ష్యం



ఐవీఎఫ్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెంటపాడు: పాడిరైతులకు మేలుజాతి పశుసంతతి అభివృద్ధే లక్ష్యంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పనిచేస్తోందని సంస్థ చైర్మన్ పసల కనక సుందర్రావు పేర్కొన్నారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో (ఐవీఎఫ్)కి సంబంధించిన బ్రోచర్ ఈవో జేసురత్నం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పసల కనకసుందర్రావు మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దీనికి సంబంధించి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో త్వరలో ఐవీఎఫ్‌ను ప్రవేశపెట్టేందుకు మేలుజాతి కోసం అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విప్పర్రు మాజీ సర్పంచ్ పసల గంగారామచంద్రన్, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్నాథపురంలో ఉరుసు మహోత్సవాలు ప్రారంభం



జగన్నాథపురం దర్గాలో బాబా వారి సమాధికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామంలోని హజరత్ కాలే మస్తాన్ షా ఔలియా (దర్గా)లో 107వ ఉరుసు మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం బాబా వారి సమాధిని శుద్ధిచేసి, గంధం పూసి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా బాబా వారిని దర్శించేందుకు భక్తులు తరలివచ్చారు. దర్గా పోషకురాలు అబ్బిన నాగమణి, కుమారుడు రాజీవ్ చౌదరి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం గుర్రంపై గంధం ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని, భక్తులు పాల్గొనాలని దర్గా పోషకురాలు నాగమణి కోరారు.

ఉమాసిద్ధేశ్వరస్వామికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉమాసిద్ధేశ్వరస్వామి

అత్తిలి: స్థానిక ఉమాసిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోగల శ్రీసూర్యదేవాలయం, నవగ్రహ మండపాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీసూర్యభగవానుడికి అభిషేకాలు, సాయంత్రం శాంతి కల్యాణం జరిపించారు. బండి భాస్కరరావు, శేషమ్మ దంపతులచే పూజాదికాలను జరిపారు. అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్యావసరాల అందజేత

భీమవరం: మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడేరు రోడ్‌లో పేద వృద్ధులు, వికలాంగులకు శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాస్, టి.నలంద, మహేశ్వరి పాల్గొన్నారు.

రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, స్వాతంత్య్రం

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

తణుకు అర్బన్: భారత రాజ్యాంగ గొప్పదనాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. రిపబ్లిక్ డే వేడుకలు తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అదే రాజ్యాంగ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును భారతదేశంలో గణతంత్ర దినోత్సవంగా నిర్వహించుకుంటామని అన్నారు. ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, తణుకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం ఆనంద్‌కుమార్, తాటిపర్తి వాసు, సామంతుల అప్పారావు, ఎస్వీ జాకబ్‌బాబు, షేక్ బాజీ, జిలానీ, ఫహీమా, శకుంతల పాల్గొన్నారు.

తణుకు కోర్టులో..

తణుకు కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణసత్యలత జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.సాయిరామ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పీవీఎస్ రంజిత్‌కుమార్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేవీ నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

నూరు మసీదులో...

తణుకు పాతవూరులోని నూరు మసీదు ఆవరణలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా మసీదు ఇమామ్ ఎస్‌డీ సాధిక్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, షేక్ ముస్తాఫా, మదీన జిలాని, అక్బర్, షేక్ చినమస్తాన్, దావూద్ అహ్మద్ పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

తాడేపల్లిగూడెం రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఎగురవేసి, మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ శివశంకర్, డీటీ ఎస్.జయలక్ష్మి, ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.శ్రీనివాస్, ఆర్ఐ ప్రభుకుమార్, వీఆర్వోలు ఆర్.చెల్లయ్య, సీహెచ్.రాజేష్, కే.రాంబాబు, ఆర్.పోతురాజు, సీహెచ్.భాస్కరరావు, టీవీఎస్ఎస్ఎస్.శ్రీనివాసరావు, ఎ.నారాయణ, టి.మంగరాజు, చిట్టిబాబు, బి.నాగరాజు, లలిత, డి.దేవరాజు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఏఎంసీ కార్యాలయం వద్ద చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, అప్పారావుపేట ఎంపీపీ స్కూల్, మారంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, జగన్నాథపురం, కడియద్ద, దండగర్ర, ఎల్.అగ్రహారం, వెంకట్రామన్నగూడెం, మాధవరం, కృష్ణాయపాలెం, పెదతాడేపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో వి.హనుమ, ఏపీవో జె.థామస్, పొట్నూరి రాజు, సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు, కే.మోహను, ఎం.అశోక్, సర్పంచ్‌లు యాతం కోటీశ్వరి, ఆరుగొల్లు శ్రీనివాస్, ఉప సర్పంచ్ సరిపల్లి కృష్ణంరాజు, మాజీ సర్పంచ్‌కల్లేపల్లి కృష్ణంరాజు, గెడ్డం మోషే, నాయకులు మాదేపల్లి సూర్యనారాయణ, ఎస్.సూర్యనారాయణ, దారపురెడ్డి శ్రీనివాస్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఏఎంసీ డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తణుకు అర్బన్: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్, గుబ్బల తమ్మయ్య తదితరులు



తాడేపల్లిగూడెం రూరల్: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం చేస్తున్న ఆర్డీవో కే.చెన్నయ్య



తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏడీజే కోర్టు ఆవరణ సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ఇంచార్జి జడ్జి బి.సత్యవతి



తాడేపల్లిగూడెం (టీఓసీ): మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా వందనంలో ఆర్డీఓ చెన్నయ్య, కమిషనర్ తదితరులు



పెంటపాడు: తహసీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తాడేపల్లిగూడెం: ఉద్యానవర్సిటీలో ప్రతిభ చూపించిన వారికి పురస్కారాలు అందజేస్తున్న వీసీ జానకీరామ్



తణుకు టౌన్: మండపాకలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తణుకు టౌన్: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను తణుకు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తణుకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రుద్ర ధనరాజు, ఎంపీడీవో కే కిరణ్‌కుమార్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతయ పతాకాన్ని ఆవిష్కరించారు. తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, నాయకులు పాల్గొన్నారు. ముద్దాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తణుకులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీ అనిల్‌కుమార్, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పెంటపాడు మండలంలో...

పెంటపాడు: గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం పెంటపాడు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెంటపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ కార్యాలయంలో జీవీ శేషగిరిరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో పార్థసారథి తదితరులు జెండా వందనం చేశారు. టీబీఆర్ సైనిక స్కూల్లో సంస్థల చైర్మన్ భోగేశ్వరరావు, పెంటపాడులో పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మోహనరావు తదితరులు జాతీయజెండా ఎగువేసారు. బేసిక్ స్కూల్‌లో నల్లమిల్లి విజయానందరెడ్డి, కొండేపాడులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్, పంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు జాతీయజెండా ఎగురవేశారు. జట్లపాలెం గ్రామంలో సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, మండల వ్యవసాయశాఖ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ తదతరులు జాతీయజెండా ఎగురవేశారు. పెంటపాడు అంబేడ్కర్ సెంటర్‌లో సర్పంచ్ సూర్యకళలు, తాడేపల్లి ఈశ్వరరావులు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్ పసల కనకసుందర్రావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

పట్టణంలో ఘనంగా గణతంత్ర వేడుకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గణతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఏడీజే కోర్టు ఆవరణ సముదాయంలో శుక్రవారం జాతీయ జెండాను ఏడీజే కోర్టు ఇంచార్జి జడ్జి బి.సత్యవతి ఎగురవేశారు. సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్‌శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అన్నామణి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుంధతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ అప్పిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జెండా వేడుకల్లో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ శామ్యూల్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, ఈఈ మురళీకృష్ణ, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు, లయన్స్‌క్లబ్ డైమండ్స్ జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో జెండా వందనం జరిగింది. పాతూరులోని సంజీవ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

తాడేపల్లిగూడెం: స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు కోరారు. విద్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు వేడుకగా సాగాయి. ఏపీ నిట్‌లో జరిగిన కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ జీఆర్‌కె.శాస్త్రి మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమన్నారు. ఉద్యానవర్సిటీలో జరిగిన వేడుకల్లో వీసీ జానకీరామ్ వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. ఉత్తమ సేవలందించిన వారికి పురస్కారాలు అందజేశారు. నన్నయ్య ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.అశోక్, పాల్గొన్నారు. శశి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో సంస్థ అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ ప్రిన్సిపాల్ మొహమ్మద్ ఇస్మాయిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యసాధకుడు డిప్యూటీ సీఎం కొట్టు



కొట్టు సత్యనారాయణను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): కార్యసాధకుడు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, పలువురు వక్తలు కొల్లి సుబ్రహ్మణ్య శర్మ, యాళ్లబండి రామకృష్ణ పరమహంస, పీతాల సుధాకర్, ఆర్ఎస్వీ సోమేశ్వరరావు, శిరిగినీడి విజయకృష్ణ, అద్దంకి విజయకుమార్, హరనాధ్, సూర్యమణి ముఖర్జి, ముత్తా రామారావు, కర్నాటి కన్నయ్య, తెన్నేటి జగ్‌జీవన్‌లు కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలోని బలుసులమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కోర్టును తీసుకువచ్చిన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజీ పడని మనస్తత్వం, విజన్ ఉన్న నాయకుడు కొట్టు సత్యనారాయణ అని కొనియాడారు. ఏడీజే కోర్టు రావడంతో మూడు నియోజకవర్గాల ప్రాంతాలకు, 110 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయుక్తం కల్గిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని, తమ సహాయ సహకారాలు తప్పక ఉంటాయని న్యాయవాదులు పేర్కొన్నారు. ముందుగా కొట్టు సత్యనారాయణను వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏజేపీ దశిక మురళీకృష్ణ, ఏకాంత్, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి భాస్కరరావు, ముప్పిడి సంపత్‌కుమార్, కొలుకులూరి ధర్మరాజు, జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, కమిషనర్ శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- గోటేరులో ప్రజా దీవెన యాత్ర



కత్తవపాడులో మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ఇరగవరం మండలంలోని కత్తవపాడు, పాదలాడ, కొత్తపాడు, అర్జునుడు పాలెం, గోటేరు, కె ఇల్లిందలపర్రు గ్రామాల్లో ప్రజా దీవెన పాదయాత్ర కొనసాగింది. అర్జునుడు పాలెంలో 48.06 లక్షలతో నిర్మించిన సచివాలయం, 28.94లక్షలతో నిర్మించిన రైతు భరోసా, 53.5 లక్షలతో కె ఎల్ కె రోడ్డు నుంచి అంతెన గుంట వరకు నిర్మించిన పీఆర్ బీటీ, సీసీ రోడ్డు , 38.5 లక్షలతో నిర్మించిన శివాలయం నుంచి గోటేరు సీసీ రోడ్డు , కె ఇల్లిందలపర్రులో 10 లక్షలతో నిర్మించిన శ్మాసన వాటిక ప్రహరీ గోడ, 48.06లక్షలతో నిర్మించిన సచివాలయం, 28.94లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ సెంటర్, 25.5 లక్షలతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పిశెటి అలివేలు మంగ తాయారు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స రామభద్ర రాజు, మల్లి రెడ్డి నాగార్జున ,సర్పంచ్‌లు జుత్తిగ గాయిత్రి దేవి, బొక్కా లక్ష్మీ, నాయకులు జుత్తిగ కిషోర్ ,గరికి పాటి సతీష్ , మండల ఎస్సీ సెల్ నాయకులు గోగి బాబీ, కార్యదర్శులు కె శకుంతల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): భారత రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా పాటించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు కొనియాడారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తాలూకా ఆఫీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మంగరాజు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ దేశంలో ఉన్న వారందరూ సమానంగాను కలిసి మెలిసి ఉండాలని, అందరికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమంకోసం ఎనలేని కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని పార్టీలు కలిసి వచ్చి పోటీచేసిన, రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, ప్రజలు భాగస్వాములు కావాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని 23,24,25 వార్డుల్లో హెల్త్ సిబ్బందిచే శుక్రవారం డ్రైడేను నిర్వహించారు. వార్డులో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. ఫీవర్ సర్వేలు, కీటక నియంత్రణ సర్వేలు క్షేత్రస్థాయిలో నిర్వహించారు. దోమల ద్వారా వచ్చే వాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా చూసుకోవాలని కోరారు. లార్వా దశలో దోమలను అరికట్టేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆరోగ్య శాఖ వారు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి ఆదిలక్ష్మి, ఆశాలు కుమారి, సీతారత్నం, శానిటేషన్ కార్యదర్శి దుర్గ ప్రసాద్, వలంటీర్లు, ఆరోగ్య సహాయకులు కాంతారావు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామేష్

తణుకు అర్బన్: నూతనంగా ప్రవేశపెట్టబడిన చట్టాలపై జూనియర్ న్యాయవాదులు అవగాహన పెంచుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ అన్నారు. తణుకు బార్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నూతన చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆంగ్లేయుల కాలం నుంచి అమలవుతున్న ఐపీసీ, సీఆర్‌పీసీ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానాల్లో కొత్త చట్టాలు లోక్ సభలో ఆమోదం పొందాయని చెప్పారు. అనంతరం సెంటర్ ఫర్ ప్రాక్టీసింగ్ లా హైదరాబాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఏపీ సురేష్, రాజేశ్వరి తమన్‌లు కొత్త చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. న్యాయవాదులు కేఎస్ఎల్ఎన్ ప్రసాద్, గోటేటి ప్రసాద్, వి.గోవింద రావు, వి.దీక్షితులు, పొట్ల సురేష్, తిర్రే సత్యనారాయణరాజు, అశోక్, గణేష్, అజయ్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్ళమ్మవారి 60వ వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు అడబాల సత్యనారాయమూర్తి ఆధ్వర్యంలో భక్తిరంజని, నాలుగు గంటల కు బ్రహ్మకుమారి రేవతి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. సాయంత్రం 5 గంటలకు సంస్కృతి కూచిపూడి అకాడమీ, పాలకొల్లు ఆధ్వర్యంలో 'కూచిపూడి భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.